క్లుప్తంగా

విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రామాపురం : ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్షలో విద్యార్థుల ప్రతిభ కనబరిచారు. నల్లగుట్టపల్లె బీసీ కాలనీకి చెందిన దేరంగుల కృష్ణవేణి 73 మార్కులతో మొదటి ర్యాంక్, ముక్కపోటు వైష్ణవి 64 మార్కులతో మూడో ర్యాంకు సాధించారు. విద్యార్థులను హెడ్ టీచర్ ఎస్.ఎండీ. రఫీ, ఉపాధ్యాయులు సుజాతలు మంగళవారం అభినందించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలిపారు.

చెక్‌పోస్టు తనిఖీ



చెక్‌పోస్టును తనిఖీ చేస్తున్న మూన్, రవీంద్రకుమార్, ధిల్ అహ్మద్

సంబేపల్లి : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మండల పరిధిలోని గుట్టపల్లె వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును మంగళవారం ఎన్నికల అబ్జర్వర్ మూన్, ఐఆర్ఎస్, ఐపీఎస్ రవీంద్ర కుమార్, ధిల్ అహ్మద్‌లు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. అక్రమంగా మద్యం తరలింపుపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు.

నైపుణ్యాలు పెంపొందించాలి



చిత్తు పేపర్లతో అలంకరణ వస్తువుల తయారీని నేర్పుతున్న రాజశేఖర్

రాయచోటి అర్బన్ : పిల్లల్లో నైపుణ్యాలు పెంపొందించాలని, దీనివల్ల నవకల్పనలను సృష్టించవచ్చునని జనవిజ్ఞానవేదిక (జేవీవీ) నేతలు రామయ్య, గోపాల్ దాస్ రాజశేఖర్‌లు అన్నారు. జేవీవీ ఆధ్వర్యంలో పట్టణంలో రెండవరోజు నిర్వహించిన వేసవివినోదం కార్యక్రమంలో గోపాల్‌దాస్ రాజశేఖర్ పిల్లలకు పర్యావరణ అనుకూల చెత్తబుట్టలు, ఇంటిలో ఉపయోగపడే అలంకరణ వస్తువులను పనికిరాని చిత్తుపేపర్లతో అందంగా తయారుచేయడం గురించి నేర్పించారు. కార్యక్రమంలో జేవీవీ నేతలు రవీంద్రారెడ్డి, బయారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులకు కంటి పరీక్షలు



ఆర్టీసీ ఉద్యోగులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

పీలేరు రూరల్ : ఆర్టీసీ డిపోలో విధులు నిర్వహిస్తున్న డ్రైవర్లు, కండెక్టర్లు, సిబ్బందికి ఉచిత కంటి వైద్యపరీక్షలు నిర్వహించినట్లు డిపో మేనేజర్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆర్టీసీ బస్టాండ్‌లో తిరుపతి అరవింద్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో కంటి వైద్యశిబిరం నిర్వహించి, 76 మందికి వైద్యపరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందచేశారు. కార్యక్రమంలో డాక్టర్ కస్తూరి, క్యాంప్ ఇన్‌చార్జి గౌరీశంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్న్‌షిప్‌కు విద్యార్థుల ఎంపిక



ఇంటర్న్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్, అధ్యాపకులు

పీలేరు రూరల్ : స్థానిక సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో డిగ్రీ రెండవ ఏడాది చదువుతున్న ఎనిమిది మంది విద్యార్థులు జాయినింగ్ ది డాట్స్ కంపెనీలో షార్ట్ టర్మ్ ఇంటర్న్‌షిప్‌కు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డా. సుదాకర్ రెడ్డి తెలిపారు. ఎంపికైన విద్యార్థులు తప్పనిసరిగా ఇంటర్న్‌షిప్ పూర్తి చేయాలన్నారు. అనంతరం ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు అభినందించారు. అధ్యాపకులు కవిత, కిశోర్‌కుమార్‌రెడ్డి, సైపుల్లా పాల్గొన్నారు.

ఘనంగా శ్రీశ్రీ జయంతి

నందలూరు (రాజంపేట) : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీశ్రీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ పీఓ డాక్టర్ పి.నీలవేణి మాట్లాడుతూ శ్రీ రంగం శ్రీనివాసరావు విప్లవానికి, అభ్యుదయ వాదానికి చిరునామా అన్నారు. ఆయన తరతరాలకు నిలిచే చైతన్య శక్తి అని కొనియాడారు. తెలుగులో ఆ మహాకవి స్ఫూర్తిదాయక ప్రస్థానం ఆచంద్రార్కం కొనసాగి ఎప్పటికప్పుడు ప్రజలను జాగృతిని కల్గిస్తుందన్నారు.

కేవీపల్లె.. ప్రగతిముల్లె

- మారుమూల మండలంలో అభివృద్ధి పరుగులు
- ముంగిటకే సంక్షేమం పథకాలు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

గ్రామ సచివాలయాలకు రూ.5.20 కోట్లు

రైతు భరోసా కేంద్రాలకు రూ. 3.11 కోట్లు

వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లకు రూ. 1.24 కోట్లు

నాడు - నేడు పథకంలో రూ. 8 కోట్లతో

పాఠశాలల అభివృద్ధి

రూ.15 కోట్లతో రోడ్లు అభివృద్ధి



నాడు నేడులో అభివృద్ధి చెందిన కేవీపల్లె ఏపీ మోడల్ స్కూల్

కేవీపల్లె : ప్రతి వీధి ముంగిటే సచివాలయాలు కొలువుదీరాయి. ఇంటి చెంతనే ప్రజలకు వైద్యం అందుతోంది. ఆ పక్కనే రైతు భరోసా కేంద్రాలు దర్శనమిస్తున్నాయి. ఏళ్లతరబడి అభివృద్ధికి దూరంగా ఉన్న మారుమూల మండలమైన కేవీపల్లెలో ప్రగతి పరుగులు తీస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులకు ప్రాధాన్యత ఇచ్చారు. అంతేగాక సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు చేసి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మండలంలో అభివృద్ధి పథకాలు..

మండలంలో 13 గ్రామ సచివాలయాలకు కొత్త భవనాలు మంజూరయ్యాయి. అలాగే గ్రామ సచివాలయాల పరిధిలో ఒక్కో రైతు భరోసా కేంద్రం, హెల్త్ క్లినిక్‌లకు పంచాయతీరాజ్ కింద కొత్త భవనాలు నిర్మించారు.గ్రామ సచివాలయాలకు రూ. 5,20,00,000, రైతు భరోసా కేంద్రాలకు రూ. 3,11,22,00, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లకు రూ. 1,24,80,000 ప్రభుత్వం ఖర్చు చేశారు. అలాగే మండలంలో వివిధ గ్రామాల్లో సిమెంట్ రోడ్లు మొత్తం 13 పనులకు రూ. 5,15,20,000 ఖర్చు చేశారు.అలాగే మండలంలోని ఎంపీపల్లె, నూతనకాల్వ, మార్లేళ్ల పంచాయతీలలో సుమారు రూ. 10 కోట్లతో కొత్తగా తారు రోడ్లు మంజూరు చేశారు.

నాడు–నేడు కింద పాఠశాలల అభివృద్ధి..

నాడు - నేడు పథకం కింద మండలంలో పలు పాఠశాలల రూపు రేఖలు పూర్తిగా మారి పోయాయి. నాడు నేడు మొదటి విడతలో రూ. 4 కోట్లతో 23 పాఠశాలలు రెండో విడతో మరో రూ. 4 కోట్లతో రూ. 21 పాఠశాలలు అభివృద్ధి చేయడం జరిగింది. మండలంలో మొత్తం రూ. 8 కోట్లతో ప్రభుత్వ బడులు అభివృద్ధిని సంతరించుకున్నాయి. అలాగే పాఠశాలల మెయింట్‌నెన్స్‌కు సుమారు రూ. 5 లక్షలు మంజూరైంది.

మండలంలో వివిధ పథకాల కింద ప్రజలకు లబ్ధి

మండలంలో అమ్మ ఒడి కింద 5152 మందికి రూ.17,30,95,039, చేయూత 2739 మందికి 21,87,33,750, చేదోడు 167 మందికి రూ.31,40,000, కాపునేస్తం 182 మందికి రూ.60,90,000, నేతన్న నేస్తం 38 మందికి రూ.2,30,400, జగనన్న విద్యాదీవెన పథకంలో 3306 మందికి 7,81,53,789, కల్యాణమస్తు 22 మందికి రూ.18,00,000, వైఎస్సార్‌బీమా 73 మందికి రూ.1,08,64,999, పింఛన్ కానుక 8041 మందికి రూ.67,20,98,000, వాహనమిత్ర పథకంలో 263 మందికి రూ.72,80,000, రైతు భరోసా పథకంలో 8344 మందికి రూ.41,68,81,850, జగనన్న తోడు 769 మందికి రూ.13910979, వైఎస్సార్ ఆసరా 5061 మందికి రూ. 27,82,01,067, పంటల బీమా పథకంలో 4871 మందికి రూ.1,76,09,871, సున్నా వడ్డీ పంట రుణాలు 3126 మందికి రూ.1,27,38,864, రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ 1015 మందికి రూ.53,41,785, ఈబీసీ నేస్తం767 మందికి రూ.2,12,85,000, ఆరోగ్య శ్రీ కింద 2210 మందికి రూ.7,06,33,105 ప్రభుత్వం అందజేసింది.



తువ్వపల్లెలోని గ్రామ సచివాలయ భవనం



నూతనకాల్వలోని రైతు భరోసా కేంద్రం



కేవీపల్లెలో వైఎస్సార్ హెల్త్ క్లినిక్



కొత్తవడ్డిపల్లెలో సిమెంట్ రోడ్డు

కరువు సహాయక చర్యలు చేపట్టాలి

రాయచోటి టౌన్ : రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహాయక చర్యలు చేపట్టాలని రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యుడు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లాతో పాటు రాష్ట్రంలో కరువు పరిస్థితులు ఉన్నాయన్నారు. వర్షాలు కురవకపోవడంతో నీటి మట్టాలు పూర్తిగా అడుగంటిపోయాయని చెప్పారు. దీంతో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నెలకొందన్నారు. పశుగ్రాస సమస్య తీవ్ర రూపం దాల్చకముందే ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు.

దరఖాస్తులు ఆహ్వానం

పీలేరు : మండలంలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీకి అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రసాద్‌రావు తెలిపారు. 3వ తరగతికి 40 గాను ఎస్టీ 32, ఎస్సీ 5, బీసీ 2, ఓసీ 1, 4వ తరగతిలో 39(ఎస్టీ), 5వ తరగతిలో 38(ఎస్టీ), 6 తరగతిలో 29(ఎస్టీ), 7వ తరగతిలో 34(ఎస్టీ), 8వ తరగతిలో 26(ఎస్టీ), 9వ తరగతిలో 29(ఎస్టీ) సీట్లు ఖాళీలున్నాయని, ఆసక్తి కలిగిన వారు నేరుగా పాఠశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 20వ తేదీలోపు దరఖాస్తు చేయలని, లాటరీ పద్ధతిలో అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని తెలిపారు.

ఆంజనేయస్వామికి పూజలు

రైల్వేకోడూరు : కోడూరు పట్టణంలోని గాంధ్రవీధిలో వెలసిన అభయాంజనేయస్వామికి భక్తులు మంగళవారం ఘనంగా పూజలు నిర్వహించారు. అర్చకులు ప్రదీప్ శర్మ స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేశారు. అనంతరం ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

జగనన్నతోనే అభివృద్ధి, సంక్షేమం



చిలకలూరిపేటలో ఎన్నికల ప్రచారం చేస్తున్న గడికోట సుదీప్‌రెడ్డి

గాలివీడు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని మండల వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి గడికోట సుదీప్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గాలివీడు పంచాయతీలో గాలివీడు 2,3 గ్రామ సచివాలయం పరిధిలో సింగల్ విండో అధ్యక్షుడు మిట్టపల్లె వేదమూర్తిరెడ్డి, పార్టీ కన్వీనర్ యదుభూషన్‌రెడ్డి, మండల ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. అనంతరం మాట్లాడుతూ గతంలో 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబును ప్రజలు ఎవ్వరు నమ్మడం లేదని, ఆయన అధికారం కోసం అరచేతిలో వైకుంఠం చూపిస్తారన్నారు. జగనన్న సంక్షేమ పథకాలను ప్రవేశాపెట్టి 99శాతం అమలు చేశారన్నారు.ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో అభ్యర్థులను గెపించాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు ఖాదర్‌మోద్దిన్(ఎస్‌కే), ఉప సర్పంచ్ వెంకటరత్నం, మైనార్టీ నాయకులు నిజామొద్దిన్, నజీరుల్లా ఖాన్, కాపు నాయకులు వేణుగోపాల్, సచివాలయం కన్వీనర్ సుబ్బారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగాధర్‌నాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు నాగభూషణ్ నాయుడు, ఆదినారాయణరెడ్డి, డీలర్ సుబ్బారెడ్డి, వెంకటయ్య, నాగేశ్వర్‌రావు, సుధాకర్‌రెడ్డి, బీసీ నాయకులు సూరీ, విశ్వనాథరెడ్డి, గంగాధర్, సర్పంచ్‌లు ఉమాపతిరెడ్డి, దీప్తి వెంకటాద్రి, చెన్నకేశవరెడ్డి, ఉమా ప్రభాకర్, మాజీ ఎంపీపీ బండి చిన్నరెడ్డి, మాజీ ఎంపీటీసీ దాసరి చిన్నరెడ్డి, వాణిజ్య శాఖ అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, బీసీ నాయకులు పరుశురాం, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫ్యాను గుర్తుకు ఓటు వేయండి



ఇంటింట ప్రచారంలో రమేష్ కుమార్ రెడ్డి, మద్దిరేవుల సుదర్శన్ రెడ్డిలు

లక్కిరెడ్డిపల్లి: సంక్షేమ పాలన కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిని చేసుకుందామని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి, అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షుడు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కుర్నూతల గ్రామం, కస్తూరిరాజుగారిపల్లె, దేవలంపల్లి, చాగలగుట్టపల్లి, కస్తూరిరాజుగారిపల్లి కస్బా, గంధంవారిపల్లి , గురవయ్యగారిపల్లి, బత్తినవాండ్లపల్లె, సిద్ధకవాండ్లపల్లె, కాకులవరం గ్రామాల్లో మద్దిరేవుల సింగల్ విండో ప్రెసిడెంట్ సిద్ధక రామచంద్రారెడ్డి, స్థానిక సర్పంచ్‌లు రమణయ్య, సిద్ధక నాగిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పోలిరెడ్డి సుబ్బారెడ్డి, లోమడ రామసుబ్బమ్మ, జగన్ మోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు విజయభాస్కర్ రెడ్డి, శివారెడ్డి, మాజీ సర్పంచ్ దేవేంద్రరెడ్డిలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి వైఎస్సార్‌సీపీ రాయచోటి ఎమ్మెల్యే అభ్యర్థి గడికోట శ్రీకాంత్ రెడ్డిని, రాజంపేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిన పలువురికి రమేష్ కుమార్‌రెడ్డి, సుదర్శన్ రెడ్డిలు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ ఇంట్లో మంచి జరిగి ఉంటేనే ఓటు వేయండి అంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బహిరంగంగా ఓటు అడుగుతున్నారని, చంద్రబాబు పొత్తులు కోసం వెంపర్లాడి జనసేన, బీజేపీతో జతకట్టి సూపర్ సిక్స్ పేరుతో అబద్ధపు హామీలను గుప్పిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో కూటమికి ఓటు ద్వారా తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మండల కో–ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ కాలాడి ప్రభాకర్ రెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ యర్రంరెడ్డి, లక్కిరెడ్డిపల్లి మండల జేసీఎస్ కన్వీనర్ లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ సభ్యులు శంకర్ నాయుడు, గంగమ్మ ఆలయ మాజీ చైర్మన్ నరసింహారెడ్డి, సర్పంచ్‌లు వెంకట నారాయణ రెడ్డి, జనార్దన్ రెడ్డి, రెడ్డయ్య, మాజీ ఎంపీటీసీ రామ్మోహన్ శెట్టి, ఉప సర్పంచ్ చిన్నప్ప, వేమిరెడ్డి రాజారెడ్డి, సంజీవ రెడ్డి, వైఎస్సార సీపీ యువజన నాయకులు అంబాబత్తిన రమేష్, మాజీ సర్పంచ్ దుర్గయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు రవిరెడ్డి, కాలాడి వినయ్ కుమార్ రెడ్డి, బ్రిండ్రేవు వెంకటనారాయణ రెడ్డి, వాసుదేవుడు, కిషన్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీనివాసులు, కృష్ణమూర్తి, ఆంజనేయులు నాయుడు, పి రమణ, చెన్న కృష్ణారెడ్డి, గడికోట శంకర్ రెడ్డి, మహ్మద్ షరీఫ, నిజాముద్దీన్, వెంకటరమణ, జయరాం, నాగరాజ, రమణయ్య, బాలగుండ్ల, రాజేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభకు తరలివెళ్లిన కార్యకర్తలు



గుర్రంకొండ నుంచి బయలుదేరిన నాయకులు, కార్యకర్తలు



కలకడ మండలం నుంచి కలికిరికి వెళుతున్న వైఎస్సార్‌సీపీ అభిమానులు

గుర్రంకొండ : కలికిరిలో మంగళవారం జరిగిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభకు మండలంలోని 15 గ్రామ పంచాయతీల నుంచి భారీ ఎత్తున కార్యకర్తలు, నాయకులు తరలివెళ్లారు.మధ్యాహ్నం 12 గంటల నుంచి గ్రామాల్లో కోలాహలం మొదలైంది. మేళతాళాలతో ఉత్సాహంతో గ్రామాల నుంచి కార్యకర్తలు, నాయకులు వాహనాల్లో భారీ ఎత్తున తరలివెళ్లారు.

కలకడ : కలికిరిలో నిర్వహించిన సిద్ధం సభకు మండలంలోని అన్ని గ్రామాలనుంచి అత్యధికంగా వైఎస్సార్ సీపీ అభిమానులు తరలివెళ్లారు. మంగళవారం సాయంత్రం వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, అభిమానులు ప్రతి గ్రామం నుంచి వాహనాల్లో వెళ్లారు.

వైఎస్ జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందాం



గువ్వలచెరువులో ఇంటింటి ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డి తదితరులు



బోస్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి శివలలిత



చిన్నమండెంలో ఇంటింటి ప్రచారంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు

రామాపురం : మండలంలోని గువ్వలచెరువులో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డిలకు ఫ్యాన్ గుర్తకు ఓటు వేసి గెలిపించి తిరిగి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం మాట్లాడుతూ చంద్రబాబు సూపర్ సిక్స్ పేరుతో వస్తున్నాడని, తరువాత ఓంబుస్ అంటూ సూపర్ సిక్స్ కనపించకుండా చేస్తాడని ఎద్దేవా చేశారు. రాష్ట్రాన్ని రెండు ముక్కలు చేసి రాష్ట్ర వదిలిపారిపోయిన నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డికు ఇక్కడ ఓటు అడిగే హక్కు లేదని విమర్శించారు. నాలుగు శాతం రిజర్వేషన్‌ను కాపాడుకోవాలంటే మతతత్వ పార్టీతో పొత్తు పెట్టుకున్న టీడీపీని కాకుండా విభేదించి వైఎస్సార్‌సీపీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని మైనార్టీలు స్పష్టం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాధరెడ్డి, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి సూరం వెంకటసుబ్బారెడ్డి,నీలకంట్రావుపేట సర్పంచ్ అయూబ్‌ఖాన్, జెడ్పీటీసీ వెంకటరమణ, నాయకులు నారాయణ, మండల మైనార్టీ నాయకులు మహబూబ్‌బాష, బూత్ కన్వీనర్ ఖలీబ్‌బేగ్, ఫైరోజ్ అలి, ఇలియాస్, ఇంతియాజ్ పలువురు నాయకులు, కార్యకర్తలు, మైనార్టీలు పాల్గొన్నారు.

మిథున్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డిలను గెలిపించాలి

రాయచోటి అర్బన్ : మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డిలను గెలిపించుకుందామని ఎమ్మెల్యే సతీమణి గడికోట శివలలిత ఓటర్లను అభ్యర్థించారు. మంగళవారం పట్టణంలోని బోస్‌నగర్ 26వ వార్డులో ఆమె మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాషా, వైఎస్సార్‌సీపీ నేత రియాజ్ అహమ్మద్, కౌన్సిలర్‌లు, కార్యకర్తలతో కలసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. అభివృద్ధి పనులు కొనసాగాలంటే ప్రజలంతా వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఓట్లువేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ అల్తాఫ్,వైఎస్సార్‌సీపీ నేతలు జానం రవీంద్రయాదవ్, మోక్షిత, ఆనంద్‌రెడ్డి, చిల్లీస్ ఉమర్, షబ్బీర్ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలి

చిన్నమండెం : ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి మరోమారు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి పేర్కొన్నారు. సోమవారం చిన్నమండెంలోని బస్టాండ్ సర్కిల్, బలిజపల్లెలలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు మిథున్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డిలకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నాయకుడు బాబురెడ్డి, సర్పంచ్ నజీర్‌అహమ్మద్, ఎంపీటీసీలు ఏజాస్‌ఆలీఖాన్, రమేష్, వెంకటప్పనాయుడు, జేసీఎస్ మండల కన్వీనర్ అంజనప్ప, కోఆప్షన్ నెంబర్ గౌస్‌సాబ్, మాజీ సర్పంచ్ సలీం, ఉపసర్పంచ్ సుదర్శన్‌బాబు, వైసీపీ నాయకులు జావీద్, సాదిక్, సుగతుల్లా, సజాదు, అబ్రు, సైఫ్‌ఆలీఖాన్, సక్లిన్, జహీర్, బురాన్‌ఖాన్, యహియాఖాన్, ఖదీర్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్‌తో ఉజ్వల భవిష్యత్

కురబలకోట : ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్‌తో మెరుగైన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని హైదరాబాద్ డీఆర్‌డీఓ సైంటిస్టు రామ్‌సింగ్ అన్నారు. మంగళవారం అంగళ్లు మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయస్థాయి సింపోజియం ఎక్లిటిక–24 నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ చాలా మంది విద్యార్థులు సాఫ్ట్‌వేర్ రంగంవైపు మొగ్గుచూపుతున్నారన్నారు. ఎలక్ట్రానిక్స్ విద్యార్థులకు దేశంలో పేరు గాంచిన కేంద్ర ప్రభుత్వ సంస్థ డీఆర్‌డీఓలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ఇస్రో, హెచ్ఏఎల్ వంటి సంస్థల్లో మెరుగైన పరిశోధనలు జరుగుతున్నాయన్నారు.

గుంటూరుకు బదిలీ అయిన జడ్జి

నందలూరు (రాజంపేట) : మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, నందలూరు జూనియర్ సివిల్ జడ్జి కె.లత ఫిఫ్త్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జిగా గుంటూరుకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం నందలూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆమెకు అభినందన, ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. బొకేలు, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు ఆమె అందించిన సేవలపై మాట్లాడారు. ఫ్రీ లిటిగేషన్ కేసులు ద్వారా కఠినమైన సమస్యలను పరిష్కరించారని, ముఖ్యంగా పాఠశాల మధ్యాహ్న భోజనంలో అనేక సమస్యలు పరిష్కరించి, పిల్లలందరూ సంతృప్తికరంగా భోజనం చేయడానికి కృషి చేశారన్నారు.

గంగమ్మ తల్లీ.. వర్షాలు కురిపించవమ్మా



గంగమ్మ దేవతకు పూజలు నిర్వహించిన రమేష్ కుమార్ రెడ్డి, మద్దిరేవుల సుదర్శన్ రెడ్డిలు

లక్కిరెడ్డిపల్లి : గంగమ్మ తల్లీ వర్షాలు కురిపించి ప్రజలందరూ సుభిక్షంగా ఉండేలా కరుణించి కాపాడవమ్మా అంటూ చాగలగుట్టపల్లె గంగమ్మతల్లికి స్థానిక ఎంపీపీ సుదర్శన్ రెడ్డితో కలిసి వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో జగనన్న ముఖ్యమంత్రి కావాలని, సకాలంలో మంచి వర్షాలు కురిసి రాష్ట్ర ప్రజలు చల్లంగా ఉండాలని కోరుకున్నామమని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పోలిరెడ్డి సుబ్బారెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ రామ్మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ చిన్నప్ప, వైఎస్సార్ సీపీ నాయకులు పచ్చిపాల ధర్మారెడ్డి, వెంకటేష్, రాంబస్ రెడ్డి, నారాయణ రెడ్డి, బడుగు వాసుదేవుడు, నారద, గురుమూర్తి, రామ నర్సింహా యాదవ్, మీసం వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మద్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయండి



ఎక్సైజ్ పోలీసులకు సూచనలు చేస్తున్న విజయశేఖర్

రాయచోటి టౌన్ : ఎన్నికల వేళ మద్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని అనంతపురం సబ్‌డివిజనల్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ విజయశేఖర్ రాయచోటి ఎక్సైజ్ పోలీస్ అధికారులకు సూచించారు. మంగళవారం ఇక్కడ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల వేళ పాటించాల్సిన నియమాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన పట్టుబడిన మద్యం, నమోదైన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పక్క రాష్ట్రాలు, జిల్లాల నుంచి మన ప్రాంతంలోకి మద్యం రానీయకుండా కఠినంగా వ్యవహరించాలని చెప్పారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా ప్రతి ఉద్యోగి చిత్తశుద్ధితో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి సబ్ డివిజనల్ ఎక్సైజ్ ఈసీ శ్రీనివాసులు, ఇన్స్‌పెక్టర్ హిమబిందు, ఎస్ఐ మురళి తదితరులు పాల్గొన్నారు.

ఓటింగ్‌శాతాన్ని పెంచేందుకు కృషిచేయాలి

మదనపల్లె : నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకున్నప్పుడే ఓటింగ్ శాతం పెరుగుతుందని ఆర్వో హరిప్రసాద్ అన్నారు. మంగళవారం సబ్ కలెక్టరేట్‌లో బీఎల్వోలకు, సెక్టోరల్, రూట్ ఆఫీసర్లకు హోం ఓటింగ్‌పై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అతి ముఖ్యమైనదని, వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు నిస్సహాతతో ఓటు వేయలేకపోతున్నారని గుర్తించిన ఎన్నికల సంఘం వారు తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు వీలుగా హోం ఓటింగ్ విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ విధానం ఇప్పటికే తెలంగాణ ఎన్నికల్లో వినియోగించారని, ఏపీలో పార్లమెంట్ ఎన్నికల్లో వినియోగించడం తొలిసారిగా పేర్కొన్నారు. మదనపల్లె అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో... 80 ఏళ్లపైబడిన వృద్ధులు...21మంది, 40 శాతానికి పైగా వైకలత్వం ఉన్న విభిన్న ప్రతిభావంతులు...31 మంది ఉన్నారన్నారు. వీరి చిరునామాలను సేకరించామని, జిల్లా ఎన్నికల అధికారి షెడ్యూల్ ప్రకారం పోలింగ్ ఆఫీసర్, ఏపీఓ, మైక్రో అబ్జర్వర్, బీఎల్వో బ్యాలెట్ తీసుకుని వెళ్లి, గోప్యత పాటిస్తూ, వృద్ధులు, విభిన్నప్రతిభావంతుల నుంచి రహస్య ఓటింగ్ వేయిస్తారన్నారు. సాధారణ ఎన్నికలు–2024లో మదనపల్లె అసెంబ్లీనియోజకవర్గానికి పోటీచేసే అభ్యర్థుల జాబితా ఖరారైందన్నారు. బ్యాలెట్‌ను ఈవీఎంలో అమర్చేందుకు, పోస్టల్ బ్యాలెట్‌కు సిద్ధం చేశామన్నారు. కార్యక్రమంలో ఏఆర్వో బాలాజీరాజు, రమాదేవి, కే.ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఘనంగా శ్రీశ్రీ జయంతి


శ్రీశ్రీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విద్యార్థులు

నందలూరు (రాజంపేట) : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీశ్రీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ పీఓ డాక్టర్ పి.నీలవేణి మాట్లాడుతూ శ్రీ రంగం శ్రీనివాసరావు విప్లవానికి, అభ్యుదయ వాదానికి చిరునామా అన్నారు. ఆయన తరతరాలకు నిలిచే చైతన్య శక్తి అని కొనియాడారు. తెలుగులో ఆ మహాకవి స్ఫూర్తిదాయక ప్రస్థానం ఆచంద్రార్కం కొనసాగి ఎప్పటికప్పుడు ప్రజలను జాగృతిని కల్గిస్తుందన్నారు. మరో ప్రపంచం గురించి ఆలోచించే శక్తిని ఆయన సాహిత్యం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

కూటమి పార్టీల బూటకపు హామీలను నమ్మకండి


ప్రచారంలో పాల్గొన్న నాయకులు

రాజంపేట టౌన్ : ఉమ్మడి మేనిఫెస్టో అంటూ చంద్రబాబు, పవన్ కల్యాణ్ ప్రకటించిన మేనిఫెస్టో బూటకమని ప్రజలు నమ్మవద్దని మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు ఆకేపాటి అనిల్‌కుమార్‌రెడ్డిలు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో మంగళవారం వైఎస్సార్‌సీపీ నాయకులు రెడ్డిమాసి రమేష్‌నాయుడు, ఎస్.జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ అధికారం కోసం అబద్ధపు హామీలతో వచ్చే చంద్రబాబును నమ్మితే పథకాలు ఏవీ అందవని చెప్పారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను గెలిపించుకుని సంక్షేమాభివృద్ధిని సాధించుకుందామని తెలియజేశారు. కార్యక్రమంలో దండు గోపి, రోషన్, నూర్, ఇక్బాల్, హబీబ్, మస్తాన్, జానీ, అశోక్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి 20 కుటుంబాలు


పార్టీలో చేరిన వారితో ఆకేపాటి సాయిభరత్‌రెడ్డి

సిద్దవటం : ఉప్పరపల్లె గ్రామంలోని ఎస్సీ కాలనీలో టీడీపీ నుంచి వైఎస్ఆర్‌సీపీలోకి 20 కుటుంబాల వారు చేరారు. వీరంతా ఆకేపాటి సాయిభరత్‌రెడ్డి, మండల ఇన్‌చార్జి మేడా మధుసూదన్‌రెడ్డిల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీకు చెందిన అన్నిక భాస్కర్, చెరువుపల్లి శివ, ఏమిక భరత్, బొమ్మతొట్టి లక్ష్మీదేవి, ఏమిక నారాయణమ్మ, ధన్యత సునీత, గద్దె సుబ్బమ్మ, సి.కె. కౌశల్య, గద్దె చిన్న సుబ్బమ్మ, ఉప్పలూరు భారతమ్మ, పులి చిన్నకతోపాటు 20 కుటుంబాల వారికి వైఎస్ఆర్‌సీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి పథకాలకు ఆకర్శితులై తాము వైఎస్సార్‌సీపీలో చేరామని వారు చెప్పారు. కార్యక్రమంలో ఏకుల రాజేశ్వరిరెడ్డి, వల్లిచాన్, సర్పంచ్ బాలాజీ, వైఎస్ఆర్‌సీపీ నాయకులు ఈశ్వరయ్య, కనపర్తి సుబ్బారెడ్డి, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే నియోజకవర్గ అభివృద్ధి


ప్రచారంలో ధ్వజారెడ్డి, సుకుమార్ రెడ్డిలు

రైల్వేకోడూరు అర్బన్ : వైఎస్సార్‌సీపీతోనే రైల్వేకోడూరు నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డిలు మంగళవారం పేర్కొన్నారు. మండలంలోని శెట్టిగుంట పంచాయతీ లక్ష్మీగారిపల్లి, శెట్టిగుంటలలో గడప గడప తిరిగి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. సంక్షేమ పథకాలు అందాలంటే వైఎస్సార్‌సీపీనే రావాలని జగనన్ననే ముఖ్యమంత్రి కావాలని తెలియజేశారు. ప్రచారంలో అంబటి మురళి, కొరెడ్డి సిద్దయ్య, ఆదామ్ సాహెబ్, మల్లికార్జున నాయకులు పాల్గొన్నారు.

నేడు రామసముద్రంలో..

పుల్లంపేట: రామసముద్రంలో బుధవారం (నేడు) ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు మండల కన్వీనర్ ముస్తాక్ తెలిపారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీపీలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

ఓబులవారిపల్లె..

అభివృద్ధితో ప్రజ్వరిల్లె


మంగంపేట కాలుష్య ప్రభావిత గ్రామాలకు పునరావాసం కోసం ఏర్పాటు చేసిన కాలనీ

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు

- మంగపేట కాలుష్య గ్రామాలకు పునరావాసం
- సచివాలయాలతో సమస్యల పరిష్కారం
- గ్రామీణ రహదారులకు అగ్రతాంబులం

ఓబులవారిపల్లె : దశాబ్దలుగా అభివృద్ధికి నోచుకోని ఓబులవారిపల్లె మండలం 2019లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే ఈ ఐదు సంవత్సరాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్లింది. మండల ప్రజల అవసరాలకు తగ్గట్టు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు వెచ్చించి ఓబులవారిపల్లె దశాదిశ మార్చేలా పనులు చేయించింది. ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మండలాభివృద్ధికి ప్రభుత్వం తీసుకున్న చర్యలపై 'సాక్షి' ప్రత్యేక కథనం.

నాలుగు వందల కోట్ల రూపాయలతో పునరావాసం

మంగంపేట కాపుపల్లె హరిజనవాడ, ఆరుంధతివాడ మూడు గ్రామాల ప్రజలు మంగంపేట ఏపీఎండీసీలో మైనింగ్, వృథా మట్టి ద్వారా కాలుష్యంతో ఇబ్బందులుపడుతూ అంతు చిక్కని వ్యాధులతో గ్రామస్తులు మరణించేవారు. గత టీడీపీ ప్రభుత్వంలో గ్రామస్తులు అనేక సార్లు గ్రామాలను తరలించాలని గ్రామస్తులు మొరపెట్టుకున్నా ఫలితం లేదు. చివరకు గ్రామస్తులు నాయకులతో కలిసి శాంతియుతంగా ఆందోళన చేయగా అప్పటి సీఎం చంద్రబాబు నోటీసులను పెట్టి వారిని అరెస్టు చేయించారు. 2019లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే కాలుష్య గ్రామాల తరలింపును వేగవంతం చేసింది. దాదాపు రూ.400కోట్లతో 120 ఎకరాల భూమిని సేకరించి పునారావాసం కల్పించేలా చర్యలు తీసుకున్నారు. మెరుగైన పునరావాసం కోసం ప్లాట్‌లు ఇచ్చి, మౌలిక వసతులను యుద్ధప్రాతిపదికన చేపట్టారు.


అటవీ శివారు గ్రామమైన తల్లెంవారిపల్లెలో నూతనంగా నిర్మించిన ఉన్నత పాఠశాల

పాఠశాలకు మహర్దశ

గ్రామీన అటవీ శివారు పేద ప్రజలకు కార్పొరేట్ విద్యను, ఇంగ్లిష్ మీడియం అందిచాలనే లక్ష్యంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మన బడి నాడు – నేడుతో పాఠశాలల భవనాలు ఆధునీకరణ, నిర్మాణంతోపాటు పాఠశాలలో మౌలిక వసతులను ఏర్పాటు చేసి గ్రామీణ విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తున్నారు. మండలంలో తల్లెంవారిపల్లె అటవీ శివారు పేద విద్యార్థుల కోసం గ్రామంలో దాదాపు రూ. 3 కోట్లతో నాడు – నేడు నిధులతో ఉన్నత పాఠశాలలను నిర్మించి ప్రారంభించారు. మండలంలో రూ.14.25కోట్ల నాడు – నేడు నిధులతో ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు మండల వ్యాప్తంగా నిధులతో పాఠశాలల రూపురేఖలు మార్చడం జరిగింది.

సంక్షేమంతో జీవితాల్లో వెలుగులు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నవరత్నాలతో పేదల జీవితాల్లో మార్పును తీసుకొచ్చింది. ఒక్క ఓబులవారిపల్లె మండలంలోనే రూ.540 కోట్లతో డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా అర్హులైన వారికి నేరుగా వారి ఖాతాల్లోనే డిపాజిట్ చేసింది. అలానే పాల వెల్లువతో పాడి రైతులకు అదనపు ఆదాయం పొందేలా చర్యలు తీసుకున్నారు. ఇలా అన్ని వర్గాలకు అండగా నిలిచి మునుపెన్నడూ లేని విధంగా వైఎస్సార్‌సీపీ పాలన సంక్షేమాభివృద్ధితో మండల ప్రజల దశాదిశను మార్చింది.

రైతులకు నిండుగా భరోసా


రైతుల సహకారానికి రైతు భరోసా కేంద్రాలు

గ్రామీణ ప్రాంత రైతులు వ్యవసాయం చేసుకునేందుకు ప్రభుత్వం సహకారం అందిచాలనే లక్ష్యంతో ప్రతి సచివాలయ పరిధిలో రైతుల కోసం రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసింది. దాదాపు రూ.22లక్షలతో ఒక్కో ఆర్బీకేను నిర్మించారు. తద్వార రైతులకు భూ సార పరీక్షలు పంటల సాగుపై అవగాహన, మెళకువలు, ప్రభుత్వం ద్వారా సబ్సిడీపై ఎరువుల పంపిణీ, ప్రకృతి వ్యవసాయం చేసేందుకు సహాయ సహకారాలు ప్రభుత్వం అందిస్తోంది. గత ప్రభుత్వాలలో ఎన్నడూ రైతులకు ఇంతలా సహకారం అందించిన దాఖలాలు లేవని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

వంతెనలు, రోడ్ల నిర్మాణానికి ప్రత్యేక చొరవ

మండలంలో దశాబ్దలుగా పక్కా రోడ్డుకు నోచుకోని అయ్యలరాజుపల్లె, కమ్మపల్లె దళితవాడ, భద్రావతి నగర్, ముదినేపల్లె తదితర గ్రామాలలో ఈ ఐదు సంవత్సరాలలో అవసరం ఉన్నచోట పక్కా రోడ్లను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రూ.6 కోట్లతో పంచాయతీ సిమెంటు రోడ్లు నిర్మించగా, తల్లెంవారిపల్లె చారిత్రాత్మకంగా రూ.2 కోట్లతో కొత్తపల్లె, జీవీపురం గాదెల రోడ్డును నిర్మించారు. ఆర్‌అండ్‌బీ రూ.12 కోట్లతో దశాబ్దాల కల అయ్యలరాజుపల్లె లో లెవల్ అండర్ బ్రిడ్జి రోడ్లు, వంతెనలను నిర్మించడం జరిగింది. దీంతో మండలంలో అన్ని గ్రామీణ ప్రాంతలకు రోడ్డు సౌకర్యం కల్పించినట్లు అయ్యింది.


జీవీ పురం - కొత్తపల్లె మార్గంలో నిర్మించిన సీసీ రోడ్డు



అయ్యలరాజుపల్లె వద్ద లోలెవల్ కల్వర్టు నిర్మించిన దృశ్యం

ప్రజల వద్దకు పరిపాలన..


యల్లాయపల్లె సచివాలయం

గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం సాకారం చేసేందుకు ప్రభుత్వ సేవలు గ్రామీణ ప్రాంతాల ప్రజల ఇంటి వద్దనే అందించేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గ్రామాలలో సచివాలయాలను ఏర్పాటు చేశారు. దీంతో తమ ఇంటి దగ్గరలో ప్రభుత్వ సేవలు ప్రజలు పొందుతున్నారు. మండల వ్యాప్తంగా ఒక్కో సచివాలయాన్ని రూ.40 లక్షలతో మండలంలో 15 సచివాలయలను రూ.6 కోట్ల నిధులతో గ్రామీణ వాసుల సమస్యలను సచివాలయాల ద్వారా పరిష్కరిస్తున్నారు.

ఆర్ఓ మినరల్ వాటర్‌ప్లాంట్‌లు



ఏపీఎండీసీ ఆధ్వర్యంలోని వాటర్ ప్లాంట్

మండలంలో ఈ ఐదు సంవత్సరాల్లో ప్రజలకు ఆర్ఓ మినరల్ అందించేందుకు ఏపీఎండీసీ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఏపీఎండీసీ దాదాపు రూ.6 కోట్లతో 100 వాటర్ ప్లాంట్‌లను ఏర్పాటు చేసింది. దీంతో మండల వాసులకు తాగునీటి ఎద్దడి లేకుండా పోయింది.

ప్రజారోగ్యానికి ప్రాధాన్యత


పేదల వైద్యం కోసం ఏర్పాటైన విలేజ్ క్లినిక్

ప్రభుత్వం విద్య తరువాత వైద్య రంగానికి ఎంతో ప్రాధాన్యతనిచ్చింది. ప్రజలకు గ్రామాల్లోనే మెరుగైన వైద్యం అందిచాలనే లక్ష్యంతో గ్రామీణ ప్రాంతాల్లో విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేశారు. వైద్య సిబ్బంది అందుబాటులోకి తెచ్చివైద్య సేవలందిస్తున్నారు.

గుంటూరుకు బదిలీ అయిన జడ్జి


జడ్జి లతను సత్కరిస్తున్న న్యాయవాదులు

నందలూరు (రాజంపేట) : మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, నందలూరు జూనియర్ సివిల్ జడ్జి కె.లత ఫిఫ్త్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జిగా గుంటూరుకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం నందలూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆమెకు అభినందన, ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. బొకేలు, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు ఆమె అందించిన సేవలపై మాట్లాడారు. ప్రీ లిటిగేషన్ కేసులు ద్వారా కఠినమైన సమస్యలను పరిష్కరించారని, ముఖ్యంగా పాఠశాల మధ్యాహ్న భోజనంలో అనేక సమస్యలు పరిష్కరించి, పిల్లలందరూ సంతృప్తికరంగా భోజనం చేయడానికి కృషి చేశారన్నారు. రైల్వే అండర్ బ్రిడ్జి రోడ్డు వేయించారని, అందువలన ప్రజలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సంతోషంగా ఉన్నారని తెలియజేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్, సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, పనిచేసే చోట లైంగిక వేధింపులు, కుటుంబ సమస్యలను పరిష్కరించడంలో చొరవ చూపారన్నారు. అనంతరం జడ్జి కె లత మాట్లాడుతూ మండల లీగల్ సర్వీసెస్ చైర్మన్‌గా తాను నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులకు సహకరించిన న్యాయవాదులకు, రెవెన్యూ, పోలీస్ సిబ్బందికి, పత్రికా విలేకరులకు, కోర్టు సిబ్బందికి, పారా లీగల్ వలంటీర్స్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆంజనేయస్వామికి పూజలు


పూజలు నిర్వహిస్తున్న భక్తులు

రైల్వేకోడూరు : కోడూరు పట్టణంలోని గాండ్లవీధిలో వెలసిన అభయాంజనేయస్వామికి భక్తులు మంగళవారం ఘనంగా పూజలు నిర్వహించారు. అర్చకులు ప్రదీప్ శర్మ స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేశారు. అనంతరం ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు అందాయి


ఎన్నికల ప్రచారంలో మహిళా నాయకురాళ్లు

నందలూరు (రాజంపేట): అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించింది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, అలాంటి వ్యక్తిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందని మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు పల్లె మాధవి పేర్కొన్నారు. మంగళవారం నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతీలో పల్లె మాధవి ఆధ్వర్యంలో ముమ్మర ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గురించి వివరించారు. రానున్న ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని, అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజారీతో గెలిపించాలని ప్రతి ఓటరును కోరారు.

పేదల ఆర్థికాభివృద్ధే జగనన్న లక్ష్యం


మల్లెంపల్లెలో ప్రచారంలో శ్రీనివాసులురెడ్డి, నాయకులు తదితరులు

చిట్వేలి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతిగా వారి ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తున్నారని మండల కన్వీనర్ చెవ్వ శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మల్లెపల్లె, హరిజనవాడ, ఎగువపల్లి, హరిజనవాడలలో ఆయన వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలో అందరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ వైఎస్ జగన్ ఐదేళ్ల పాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. రాజంపేట ఎంపీ అభ్యర్థి మిథున్ రెడ్డి, రైల్వేకోడూరు ఎమ్మెల్యే అభ్యర్థి కొరముట్ల శ్రీనివాసులను అత్యధిక మెజార్టీతో గెలిపించి జగనన్నకు కానుకగా ఇచ్చి ఆయన మరలా ముఖ్యమంత్రి అయ్యేందుకు అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎల్‌వీ మోహన్ రెడ్డి, మహేష్ రెడ్డి, వెంకటరమణ, లింగం లక్ష్మీకర్, అన్సర్ బాషా, వేదవ్యాస్, గుండయ్య, భాస్కర్, హరి, నవీన్, హజరత్ రెడ్డి, శివారెడ్డి, స్థానిక నాయకులు శ్రీను నాయుడు, కోటయ్య నాయుడు, లక్ష్మయ్య నాయుడు, మోహన్ నాయుడు, ఎంపీపీ చంద్ర, సర్పంచ్ బాలు, రాముడు తదితరులు పాల్గొన్నారు.

'పథకాల కొనసాగింపునకు ఫ్యాన్‌కు ఓటేద్దాం'


ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామస్తులతో కొండూరు సోదరులు

పెనగలూరు (ఓబులవారిపల్లె) : వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి అన్నారు. మంగళవారం సిద్ధవరం పంచాయతీలో స్థానిక సర్పంచ్ రాఘవరెడ్డి ప్రేమలతా రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి అజయ్ రెడ్డితోపాటు వైస్ ఎంపీపీ విజయ్ రెడ్డిల అధ్యక్షతన ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్ధవరం పంచాయతీ వైఎస్సార్ సీపీకి కంచుకోటగా ఉందని, ప్రచార కార్యక్రమానికి అభిమానులు తరలిరావడం చూస్తే సంతోషంగా ఉందన్నారు. పంచాయతీలోని ప్రతి గ్రామం నుంచి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు తరలివచ్చారన్నారు. తెలుగుదేశం పార్టీ అమలు చేయలేని హామీలను మేనిఫెస్టోలో ఉంచరాని ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిఎల్ నరసింహారెడ్డి, తలమంచి ధనుంజయరెడ్డి, కాకతీయ వెంకటేశ్వరరెడ్డి, సిద్ధవరం శ్రీనివాసులురెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, నరసింహారెడ్డి, సునీల్‌కుమార్‌రెడ్డి, వెంకటరెడ్డి, రాష్ట్ర ముదిరాజ్ సంఘం డైరెక్టర్ ఈశ్వరయ్య, మాజీ ఎంపీటీసీ మల్లికార్జున, సిద్దారెడ్డి, కన్నారెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాబుని నమ్మితే మరోసారి దగానే

- ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దే
- ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు


ఓబులవారిపల్లె: ఫ్యాన్ గుర్తుకు ఓటును అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, నాయకులు

ఓబులవారిపల్లె : ప్రజలకు సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి వేయించి గెలిపించాలని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం గొబ్బూరువారిపల్లె పంచాయతీ లింగిరెడ్డిపల్లె, దళితవాడ, ఎస్టీ కాలనీలలో ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, ఏపీటీడీసీ డైరెక్టర్ సాయికిషోర్‌రెడ్డి, సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ద్వార ప్రజలకు అందిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు 2014 ఎన్నికల్లో ప్రజల కోసం వంద హామీలతో మ్యానిఫెస్టో విడుదల చేశాడని, ప్రజలు నమ్మి ఓటు వేసి ముఖ్యమంత్రిని చేశారన్నారు. అయితే ఒక్క హామీ కూడ అమలు చేయక ప్రజలను దగా చేశారని గుర్తు చేశారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని అన్నారు. ఇప్పుడు అందుతున్న పథకాలు కొనసాగాలంటే సీఎంగా వైఎస్ జగన్‌ను ఆశీర్వదించాలని తెలియజేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలను అఖండమైన మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం సాయికిషోర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల గుండెల్లో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గుడి కట్టుకున్నారని గ్రామాలలో ఎక్కడకి వెళ్లిన ఘనంగా స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎస్.ముని ప్రతాప్, ఎస్.తిరుపాల్, తమ్మెద ఈశ్వరయ్య, గుత్తి వెంకటేష్, ఎస్.శ్రీకాంత్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సీడీ నాగేంద్ర, రాష్ట్ర నాయకులు ఆక్కిరెడ్డి మధురెడ్డి, తల్లెం భరత్‌కుమార్‌రెడ్డి, పోలి పాపిరెడ్డి, సర్పంచ్ జరుగు నారాయణరెడ్డి, మల్లెం ఈశ్వరయ్య, ఆళ్ల ఈశ్వరయ్య, సీనియర్ నాయకులు గుత్తిరెడ్డి హరినాథ్‌రెడ్డి, రంపా బాలిరెడ్డి, ముక్కా శ్రీకాంత్‌రెడ్డి, డాక్టర్ వెంకటసుబ్బయ్యలు పాల్గొన్నారు.

జగనన్న పాలనను ఓర్వలేకే ఆరోపణలు


పుల్లంపేట: ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులకు హారతితో స్వాగతం పలుకుతున్న మహిళ

పుల్లంపేట : చంద్రబాబు చెబుతున్న సూపర్ సిక్స్ పథకాలను ప్రజలు నమ్మడం లేదని రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. మంగళవారం రెడ్డిపల్లి సచివాలయ పరిధిలో ఎంపీపీ ముద్దా బాబుల్‌రెడ్డి, సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, ఆలం చెంగయ్యల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎగువరెడ్డిపల్లి, కృష్ణంపల్లి, బలిజపల్లి, హరిజనవాడ గ్రామాలలో వారికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు వారికి హారతులతో స్వాగతించారు. 2024లో మరలా జగనన్న ముఖ్యమంత్రి అవుతారని ప్రజలు ఆశీర్వదించారు. ఇంటింటికి వెళ్లి నవరత్నాలు గురించి ప్రజలకు వివరించారు. మే 13వ తేదీ జరగబోయే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి కొరముట్ల శ్రీనివాసులను, ఎంపీ మిథున్ రెడ్డిలను గెలిపించాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ యువనాయకులు ముద్దా రామసుబ్బారెడ్డి, సర్పంచ్ ఆలం చెంగయ్య, పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి తురక శ్రీనివాసులురెడ్డి, రామనాథం, సుదర్శన్ రెడ్డి, బికె మణి, వెంకటేశు, నలిని, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభ

రామాపురం : ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్షలో విద్యార్థుల ప్రతిభ కనబరిచారు. నల్లగుట్టపల్లె బీసీ కాలనీకి చెందిన దేరంగుల కృష్ణవేణి 73 మార్కులతో మొదటి ర్యాంక్, ముక్కపోటు వైష్ణవి 64 మార్కులతో మూడో ర్యాంకు సాధించారు.

సహాయక చర్యలు చేపట్టాలి

రాయచోటి టౌన్ : రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహాయక చర్యలు చేపట్టాలని రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యుడు యర్రపురెడ్డి విశ్వనాథ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లాతో పాటు రాష్ట్రంలో కరువు పరిస్థితులు ఉన్నాయన్నారు. వర్షాలు కురవకపోవడంతో నీటి మట్టాలు పూర్తిగా అడుగంటిపోయాయని చెప్పారు. దీంతో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నెలకొందన్నారు. పశుగ్రాస సమస్య తీవ్ర రూపం దాల్చకముందే ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు.